కేజీబీవీలో బోధన ఇబ్బందులు

విధులకు దూరంగా ఉద్యోగులు

ఆందోళన చెందుతున్న విద్యార్థులు

సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు

నేరేడుచర్ల, జనవరి 1 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం తమను పర్మినెంట్ చేయాలని, మినిమం టైమ్ స్కైల్ అమలు చేయాలని, విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు, ఇతర సదుపాయాలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 10 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో కేజీబీవీ(పాఠశాల, కళాశాల)ల్లో పని చేసే సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీలు కూడా ఉండటంతో విద్యాబోధన కుంటుపడింది. 23 రోజులకు పైగా కేజీబీవీ ఉద్యోగులు సమ్మెలో ఉండగా విద్యాశాఖ కనీస ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకపోవడంతో పది, ఇంటర్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

గరిడేపల్లిలోని కేజీబీవీ పాఠశాల

డిజిటల్ పాఠాలే గతి..

కేజీబీవీలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన ఉంటుంది. ఫిబ్రవరిలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 5 నుంచి ఇంటర్, 21 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షలు సమీపిస్తున్నప్పటికీ ఇంకా సిలబస్ పూర్తికాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సబ్జెక్టు టీచర్లు, లెక్చరర్లు సమ్మెలో ఉండటంతో కేజీబీవీ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. బోధించే వారు లేక పోవడంతో తరగతి గదిలో ఏర్పాటు చేసి ఉన్న డిజిటల్ స్క్రీన్‌లను విద్యార్థులే ఆన్ చేసుకుని వివిధా పాఠ్యాంశాలను వింటున్న పరిస్థితి ఏర్పడింది. కొన్ని స్కూళ్లలో వేరే ఉపాధ్యాయులను తీసుకొచ్చి బోధన చేయిస్తున్నారు. పబ్లిక్ పరీక్షలను తలుచుకుంటే భయమేస్తున్నదని, సబ్జెక్టు టీచర్లు వచ్చి పాఠాలు బోధించాలని విద్యార్థులు ప్రాధేయపడుతున్నారు. ఇక కేజీబీవీల్లో బాలికల సంరక్షణ కోసం రోజుకు ఇద్దరు చొప్పున సీఆర్‌టీలు సంతకాలు పెట్టకుండా, బోధన చేయకుండానే విధులు నిర్వహిస్తున్నారు. వంట వర్కర్లు కూడా విద్యార్థులకు వంట చేసి వడ్డించి సమ్మెలో ఉంటున్నారు.

సమ్మెలో పాల్గొంటున్నది వీరే..

జిల్లా స్థాయిలో ఏపీఓ, సిస్టమ్ ఎనాలసిస్టులు, టెక్నికల్ పర్సన్లు, ఆపరేటర్లు, డీఎల్ఎంటీ, మెసెంజర్లు.. మండల స్థాయిలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఐఈఆర్‌పీలు, కంప్యూటరల్ ఆపరేటర్లు, మెసెంజర్లు.. కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు(సీఆర్పీలు).. పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్, ఎడ్యుకేషన్ టీచర్లు, పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీ, ఏఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, వంట వర్కర్లు, వాచ్‌మెన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు సమ్మెలోనే ఉంటున్నారు.

ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీటి విడుదల

- 6 తడుల్లో నీటిని అందించేలా ప్రణాళిక

తిరుమలగిరి, జనవరి 1 : ప్రస్తుత యాసంగిలో సూర్యాపేట జిల్లాలోని ఎస్సారెస్పీ రెండో దశ కాల్వకు గోదావరి జలాలను విడుదల చేశారు. జనగాం జిల్లా కొడకండ్ల మండలంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ వద్ద నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం నీటిని విడుదల చేశారు. జనవరి 1 వ తేదీ నుంచి మార్చి 31 వరకు వారబందీ పద్ధతిలో నీటిని అందించనున్నారు. రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున 6 తడుల్లో నీటిని విడుదల చేయనున్నారు. రైతులు యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తిరుమలగిరి మండలంలోని వెలిశాల 69 డీబీఎం నుంచి తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలు.. 70 డీబీఎం ద్వారా నాగారం మండలం.. 71 డీబీఎం ద్వారా నాగారం, అర్వపల్లి మండలాలు, సూర్యాపేట నియోజక వర్గంలోని ఆత్మకూర్.ఎస్, చివ్వెంల, పెన్‌పహాడ్, మండలాలు.. కోదాడ నియోజకవర్గంలోని మోతె, నడిగూడెం మండలాలకు గోదావరి జలాలు అందనున్నాయి. నీటి విడుదలతో చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జగదీశ్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 1 : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం మాడ్గులపల్లి మండలం చర్లగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ వెంకటాచారి, పోకలరాజు, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

'రహదారి భద్రత నిబంధనలు పాటించాలి'

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామారావు

కోదాడ, జనవరి 1: రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహన దారుడు నిబంధనలను పాటించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలారమేశ్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా ఎంవీఐ జిలాని ఆధ్వర్యంలో బుధవారం కోదాడలో బీఎస్ఎన్ఎల్ బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. అజాగ్రత్తే ప్రమాదాలకు కారణమని అన్నారు. వాహనాల డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు పోతాయని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. అనంతరం ఎంవీఐ జిలాని మాట్లాడుతూ.. జనవరి ఒకటి నుంచి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించి, రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సీహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి, కేఎల్ఎన్.ప్రసాద్,లారీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, బీఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డా అధ్యక్షుడు గరిడేపల్లి రమేశ్, చేపల శ్రీను, వాసు, బస్టాండ్ టాక్సీ అడ్డా అధ్యక్షుడు పల్లపు వెంకన్న, ఉసిరికాయల సుబ్బయ్య, ఇరుగు నిరంజన్ పాల్గొన్నారు.

'విద్యార్థులకు విలువలు నేర్పేది ఉపాధ్యాయులే'

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సూర్యాపేట అర్బన్, జనవరి 1: విద్యార్థులకు విలువలు నేర్పి వారి ఎదుగుదలకు పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని ప్రముఖ వైద్యుడు రంగారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ (డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, బి.వి.రావు, దశరథ రామారావు, వెంకటేశ్వర్లు, సిద్దిక్ పాషా, యోగానంద్, ప్రభాకర్, శ్రవణ్‌కుమార్, యాదగిరి, చంద్ర శేఖర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..

సూర్యాపేటలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, యాకయ్య, అరుణ భారతి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, నాగేశ్వర రావు, రమేశ్, శోభారాణి, ఆనంద్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

బ్యూటీషియన్ కోర్సుతో స్వయం ఉపాధి

రామగిరి, జనవరి 1: మహిళలు, విద్యార్థినులు బ్యూటీషియన్ కోర్సు నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని 35వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి అన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ సత్యసాయి మందిరంలో మహిళలకు ఏర్పాటు చేసిన 45 రోజుల బ్యూటీషియన్ ట్రైనింగ్ కోర్సును బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా పతాధికారులు సంధ్య, జ్యోతి, జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జి డీవీరెడ్డి, మహిళా ఇన్‌చార్జి ఝాన్సీ, మహిళా యువజన సమన్వయకర్త జయశ్రీ, శ్రీనివాస గుప్త, జయప్రకాశ్‌రెడ్డి, విశ్వశ్వర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. JS అకాడమీ (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305-All

WANTED

★ఒమెగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

విద్యతోనే సమాజంలో గుర్తింపు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ: మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ, జనవరి 1: విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కోదాడలోని ముస్లిం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ విభాగం అధికారి జగదీశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ వాజీద్, ఎంఈఓ సలీం షరీఫ్, ప్రిన్సిపాల్ మాధురిశర్మ, ఆర్ఐ రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతరకు ఏర్పాట్లపై సమీక్ష

మేళ్లచెర్వు: మేళ్లచెర్వులోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి నెలాఖరున జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సమీక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈఓ కొండారెడ్డి, తాసీల్దార్ జ్యోతి, సీఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేశ్, ఆలయ చైర్మన్ శంభిరెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల పోరాటం ఎనలేనిది

హుజూర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం న్యాయవాదులు చేసిన పోరాటం ఎనలేనిదని మంత్రి కొనియాడారు. నూతన సంవత్సరం సందర్భంగా హుజూర్‌నగర్‌లో న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సబ్ జైలును సందర్శించి ఖైదీలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి , వీరయ్య, ఏజీపీలు శ్రీనివాసులు, రేణుకాదేవి, సురేశ్, న్యాయవాదులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాఘవరావు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ సలీంషరీఫ్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్ తదితరులు

కోదాడ రూరల్, జనవరి 1: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని క్రికెట్ క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'ది కోదాడ ఇంటర్ స్కూల్ క్రికెట్ చాంపియన్ షిప్ సీజన్-3' ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాంపియన్ షిప్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.సిద్దిక్‌తో పాటు చందా శ్రీనివాసరావు, ఖాజామియా, నాగేశ్వరరావు, జబ్బార్, బడుగుల సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు చీరల పంపిణీ

నేరేడుచర్లలో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ సరిత

నేరేడుచర్ల, జనవరి 1: స్థానిక పోస్టాఫీస్ రోడ్డులోని బిలీవర్స్ చర్చిలో, మండలంలోని జానల్‌దిన్న గ్రామంలో నిరుపేద మహిళలకు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ బుధవారం చీరలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి, వేమూరి నాగవేణి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, బహుజన సామాజిక కార్యకర్త తక్కళ్ల నాగార్జున, కొణతం మంజుల, సునంద, రీడ్జోన్, లింగయ్య, సోమయ్య, దుర్గయ్య, మౌనిక, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు సాగాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిరుమర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నకిరేకల్, జనవరి 1 : నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నిర్దిష్ట లక్ష్యాలతో కొత్త సంవత్సరంలో ముందుకు సాగాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. నకిరేకల్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025లో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఎన్నో అవాంతరాలు, సమస్యలు, వివక్షను ఎదుర్కొంటూ గత కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేయడం వల్లే రాష్ట్రం ప్రగతిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొర్ల వీరయ్య, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, నాయకులు పెండెం సదానందం, సోమ యాదగిరి, నోముల కేశవరాజు పాల్గొన్నారు.

చిరుమర్తికి పలువురి శుభాకాంక్షలు

కట్టంగూర్ : నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గరిడేపల్లి, జనవరి 1: మండలంలోని అప్పన్నపేట గ్రామంలో 10 రోజుల క్రితం ఓ వ్యక్తి భిక్షాటన చేస్తూ కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతున్న అతడు బుధవారం మృతిచెందినట్లు ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు. మృతుడి వయసు సుమారు 48 సంవత్సరాలు ఉంటుందని, ఆరు అడుగుల ఎత్తు ఉన్నాడని తెలిపారు . వివరాలు తెలిసిన వారు 87126 86063 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

'పెయింటింగ్ వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి'

మోతె, జనవరి 1: పెయింటింగ్ వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవనాలకు రంగులు వేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న పెయింటర్స్‌కు బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా దోసపాటి శ్రీనివాస్, అధ్యక్షుడిగా వాస లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా నవిలే రవి, కోశాధికారిగా తలారి ప్రసాద్, కార్యదర్శిగా కొండ లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా దగ్గుల లింగయ్య, సభ్యులుగా లచ్చుమల నాగరాజు, కటారి వినోద్, గంట రాంబాబు, గంట లక్ష్మణ్, అనంతుల నరేశ్‌ను ఎన్నుకున్నారు.

'ఎస్సీ వర్గీకరణకు ఐక్యంగా ఉద్యమించాలి'

తుంగతుర్తి, జనవరి 1: ఎస్సీ వర్గీకరణకు మాదిగలు ఐక్యంగా ఉద్యమించాలని లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో జరగబోయే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల మహాసభకు మాదిగలంతా ఇంటికో డప్పుతో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 'లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల' మండల కమిటీని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిప్పలపల్లి మల్లేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా గుడిపాటి కోటేశ్, ఉపాధ్యక్షుడిగా జాజికల్ల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బొంకూరి మధుసూదన్, సహాయ కార్యదర్శిగా చింతకుంట్ల లోకేశ్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

వాసవీ కపుల్స్ క్లబ్‌కు ఐకాన్ అవార్డు

నకిరేకల్, జనవరి 1 : ఉత్తమ సేవలు అందించినందుకు గానూ వాసవీ కపుల్స్ క్లబ్ నకిరేకల్‌కు పాజిటివ్ క్లబ్ ప్రెసిడెంట్ ఐకాన్ అవార్డు దక్కింది. బుధవారం సూర్యాపేటలో నిర్వహించిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో క్లబ్‌కు అవార్డును, ఆర్‌సీ దేవరశెట్టి సత్యనారాయణకు వైబ్రెంట్ రీజియన్ చైర్ పర్సన్ అవార్డును అందించినట్లు వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, కరుణ తెలిపారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, రాగ కవిత పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి'

గుర్రంపోడ్, జనవరి 1: మండలంలో బీఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు కోరారు. మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలని కోరారు.పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

సూర్యాపేట రూరల్: జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకడ్ల జగదీశ్‌రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం సూర్యాపేటలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కాటసాని వెంకట్‌రెడ్డి, సంకరమద్ది రమణారెడ్డి, ఈదుల యాదగిరి, వాసుదేవరెడ్డి, అశోక్, మల్లయ్య, దశరథ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యాపేట టౌన్: మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ తదితరులు జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

అర్వపల్లి: జగదీశ్‌రెడ్డికి మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేశారు.

హుజూర్‌నగర్ రూరల్: జగదీశ్‌రెడ్డిని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, నాయకులు కేఎల్ఎన్.రెడ్డి, సుందరయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పండితుల ఆశీర్వచనం

సూర్యాపేట టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి వేద పండితులు ఆశీర్వచనం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని దీవించారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

సూర్యాపేట, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా కేక్‌లు కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముంగిట అందమైన రంగవల్లులు వేశారు. ఆలయాలు, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. మిఠాయిల దుకాణాల వద్ద సందడి కనిపించింది.

'సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి'

హుజూర్‌నగర్: కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, జనవరి 1: ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు పాతూరి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, నన్నెపంగ సైదులు, గురవయ్య, శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో సీపీఎం మహాసభల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, సైదులు, వీరమల్లు, త్రివేణి, మురళి, శ్రీను, వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

'పద్య నాటక కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి'

కళాకారుల సమావేశంలో మాట్లాడుతున్న పుల్లయ్యగౌడ్

పెన్‌పహాడ్, జనవరి 1: పద్య నాటక కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ నాటక సమాజాల జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్ కోరారు. బుధవారం మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ నాట్య కళా మండలి కళాకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన కళాకారులకు పెన్షన్, ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకొని కనుమరుగవుతున్న పౌరాణిక, సాంఘిక, నాటిక నాటకాలకు జీవం పోయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల జిల్లా ప్రచార కార్యదర్శి ధనియాకుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ధనియాకుల సత్యనారాయణ, పద్య నాటక సీనియర్ కళాకారులు సత్యనారాయణరెడ్డి, నారాయణ, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నూకల రాజ్యలక్ష్మి, ఎల్లయ్య, శ్రవణ్‌రెడ్డి, నరసింహాచారి, అంజిరెడ్డి, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల, జనవరి 1: మున్సిపాలిటీల్లో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులను పర్మినెంట్ చేసే వరకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా మరణిస్తే రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ. 30 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు అమరారపు పున్నయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మరాజు వెంకట్, నరసయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం బాధ్యులు

గరిడేపల్లి, జనవరి 1: మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తురక చిన్న లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం ఐఎఫ్‌టీసీ అనుబంధ ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజ నరసింహారావు, ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, సభ్యులు కలిసి చిన్న లింగయ్యకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల సైదులు, తురక శ్రీను, పిట్టల అంజయ్య, ఎర్రమాద విద్యాసాగర్, తురక పెద్ద లింగయ్య, షేక్ లాలు, శేఖర్, గుంజ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.